AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.28/2021/SP/TS** **Date: 26-04-2021**

## శ్రీ సత్యసాయి సాధనా ట్రస్ట్, పబ్లికేషన్స్ విభాగం వారి అభ్యర్థన మేరకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు అన్ని రాష్ట్రాల శ్రీ సత్యసాయి సేవా సంస్థలకు అందించిన ఆదేశములు:

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

శ్రీ సత్యసాయి సాధనా ట్రస్ట్, పబ్లికేషన్స్ విభాగం, ప్రశాంతి నిలయం వారి అభ్యర్థన మేరకు, శ్రీ సత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమిష్ పాండ్య గారు ఈ క్రింద ఇవ్వబడిన రెండు అంశాలపై అన్ని రాష్ట్రాల శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తప్పకుండా తమ దృష్టి సారించి, తదనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

**1).** లాక్ డౌన్ కారణంగా శ్రీ సత్యసాయి సాధనా ట్రస్ట్, పబ్లికేషన్స్ విభాగం, ప్రశాంతి నిలయంలో అమ్మకాలు వీలుకాక ఎక్కువ సంఖ్యలో పుస్తకాలు గత రెండు సంవత్సరాలుగా అలానే ఉన్నాయని, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తమ తమ రాష్ట్రాల్లో ఈ పుస్తకాలను విక్రయించడం ద్వారా పుస్తకములు కావలసిన భక్తులకు/సాధకులకు ఇతోధికంగా సహాయం చేసినట్టు అవుతుందని సూచించారు. అంతేకాక, శ్రీ సత్యసాయి సాధనా ట్రస్ట్, పబ్లికేషన్స్ విభాగం వారి పుస్తక నిల్వలు (inventory) తగ్గించినట్లు కూడా అవుతుంది.

ఈ ప్రక్రియలో భాగంగా అందుబాటులో ఉన్న పుస్తకముల వివరములు మీకు అందించ బడుచున్నవి. (ఫైల్ జతచేయబడినది. క్రమ సంఖ్య **12** నుండి **561** వరకు ఆంగ్ల పుస్తకములు, క్రమ సంఖ్య **870** నుండి **1106** వరకు తెలుగు పుస్తకములు ఉన్నవని గమనించగలరు).

అందరు జిల్లా/కార్య నిర్వాహక అధ్యక్షులు తమ జిల్లాలోని ప్రతి సమితి/భజన మండలిలో భక్తులకు/సాధకులకు అవసరమున్న పుస్తకముల వివరములు వెంటనే సేకరించి, రాష్ట్ర అధ్యక్షుల వారికి మొదటి కన్సాలిడేటెడ్ లిస్ట్ మే **5** వ తేదీ లోపు పంపవలసిందిగా మనవి. ఈ విషయంలో జిల్లా ఆధ్యాత్మిక విభాగం సమన్వయకర్తల సహాయ సహకారములు జిల్లా అధ్యక్షులు తీసుకోవడమే కాకుండా, తాము ప్రత్యేకంగా వ్యక్తిగత దృష్టి పెట్టాలని మనవి. తదుపరి, ప్రతి నెల ఒకటవ తేదీ తమ జిల్లా మొత్తానికి కావలసిన పుస్తకాల వివరములు పంపవచ్చు.

**2). 1958** లో స్వామి వారిచే స్వయంగా స్థాపింపబడి, సత్య ధర్మ శాంతి ప్రేమల ద్వారా మానవ జాతి ఆధ్యాత్మిక, నైతిక ఉన్నతికి దోహద పడుతున్న మాస పత్రిక 'సనాతన సారథి'. ప్రతి నెల ప్రశాంతి నిలయం నుండి భక్తుల ఇండ్లకు వస్తున్న స్వామి వారి ప్రసాదంగా ఈ మాస పత్రికను అనేక భక్తులు భావిస్తారు.

శ్రీ సత్యసాయి సాధనా ట్రస్ట్ పబ్లికేషన్స్ విభాగం వారు ఆంగ్ల సనాతన సారథికి ప్రతి నెల భారతదేశంలోని ఏదేని ఒక రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థల ద్వారా ఒక వ్యాసాన్ని కోరుతున్నారు.

*వ్యాసం పంపుటకు సూచనలు :*

a) శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో దీర్ఘ కాలంగా ఉన్న స్వామి వారి భక్తులు, స్వామివారి విద్యా సంస్థలలో చదువుతున్న/చదివిన విద్యార్థి/విద్యార్థిని, ఆక్టివ్ యువజన సభ్యులు.... మొదలగు వారు వ్యాసాన్ని పంపవచ్చు.

b) స్వామివారి అవతార వైభవం, స్వామివారి దివ్య సందేశం తెలియ పరిచే వ్యాసాలు లేదా స్వామివారి దివ్య బోధల ద్వారా రచయితలో కలిగిన స్వీయ పరివర్తన గురించి వ్రాయవచ్చు.

ఈ స్వీయ పరివర్తన స్వామివారి వైభవం/దివ్యత్వానికి నిదర్శనంగా ఉంటూ పాఠకులలో స్ఫూర్తిని నింపాలే తప్ప, రచయిత స్వోత్కర్షలాగా ఉండకూడదు.

స్వప్నానుభవములు అనుమతించబడవు.  2500 పదములకు మించకుండా వ్యాసం ఉండాలి. రచయిత తమ గురించి క్లుప్తంగా తెలియ పరుస్తూ, పేరు, ఫోన్ నంబర్, అడ్రస్ పేర్కొనాలి.

ప్రతి రాష్ట్రం నుండి ప్రతి వ్యాసం ఒక కమిటీ ద్వారా అఖిల భారత అధ్యక్షుల వారి ఆఫీస్ కు, అక్కడి నుండి సనాతన సారథి పత్రిక ఎడిటరుకు పంపబడుతుంది.

మన తెలంగాణ రాష్ట్రంలో శ్రీ బులుసు సాంబమూర్తి గారు, శ్రీ రేగళ్ళ అనిల్ కుమార్ గారు, శ్రీ వై.శ్రీరంగనాథ రాజు గారు కమిటీ సభ్యులుగా ఉండెదరు.  రచయితలు తమ రచనలను **9440654545** లేదా **9440063645** లేదా  **9972921229** కు పంపవచ్చును.

ఈ రెండు విషయాలపై (పుస్తకముల కొనుగోలు, ఆంగ్ల సనాతన సారథికి వ్యాసములు) జిల్లా/కార్య నిర్వాహక అధ్యక్షులు దృష్టి పెట్టాలని మరొకసారి మనవి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్